మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శుక్రవారం 14 ఫిబ్రవరి 2025 పేజీలు 8

# గ్రామ అభివృద్ధి కే పెద్ద పీట

- అర్హులందరికీ రేషన్ కార్డులు అందిస్తాం
- ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఉన్నా, ఏకకాలంలో రైతు రుణమాఫీ
- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** గ్రామ అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని హన్వాడ మండలం వేపూర్ గ్రామంలో 15 లక్షల ఎస్ డి ఎఫ్ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న యాదవ కమ్యూనిటీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హన్వాడ మండల అభివృద్ధి కి ఆరు కోట్ల రూపాయల తో అనేక ప్రణాళికలు సిద్ధం చేశామని, అందులో భాగంగా వేపూరు గ్రామంలో 50 లక్షల రూపాయలు తో రోడ్లు , డ్రైనేజీ మరియు అన్ని రకాల అభివృద్ధి పనులను చేస్తామని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతా బాగా లేకపోయినా ప్రతి సంవత్సరం గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తీలు, అసలు కట్టుకుంటూ అభివృద్ధి లో ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేశామని, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నామన్నారు. సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తామని, ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే మా లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని రేషన్ షాపుల్లో త్వరలో సన్న బియ్యం పంపిణీ చేస్తామని ఆయన స్పష్టం చేశారు. వేపూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్ ను పరిశీలించారు, గొండ్యాల గ్రామంలో కొలువైన శ్రీ పోచమ్మ తల్లి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోటి యాభై లక్షల రూపాయలతో కిష్టంపల్లి నుంచి జూలపల్లి వరకు నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆతర్వాత ఇబ్రహింబాద్ లో 5 లక్షల రూపాయల ఎస్డిఎఫ్ నిధుల తో నిర్మించిన సిసి రోడ్ ను ఆయన ప్రారంభించారు. అంతకుముందు ఆంజనేయ స్వామి దేవాలయలో ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్, యాదవ రెడ్డి , నరసింహులు, రఘు, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు శాంతన్న యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు బుద్దారం




సుధాకర్ రెడ్డి, వి.మహేందర్, వేముల కృష్ణయ్య , కృష్ణయ్య యాదవ్, నవనీతమ్మ, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ యాదవ్, షబ్బీర్ హుస్సేన్, ఖాజా పాషా, షబ్బీర్ హుస్సేన్, బొట్టు శ్రీను, బాల్ రెడ్డి, స్వరూప రెడ్డి, సత్తి రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణయ్య, జామ్ ఆంజనేయులు, రవి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అచ్చెన్న, వేంకటాద్రి, రామకృష్ణ తహసీల్దార్ కిష్యానాయక్, ఎంపిడిఓ యశోద తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అత్యంత పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్





**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** జిల్లాలోని ప్రతి గ్రామంలో ఇల్లు లేని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ఎంపీడీవోలను ఆదేశించారు. గురువారం సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీవోలతో నిర్వహించిన సమావేశానికి అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ గోపాల్ నాయక్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో ఎంపిక చేసిన ప్రతి గ్రామంలో ఇల్లు లేని అర్హులైన నిజమైన లబ్ధిదారులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని, ఏ ఒక్క అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కారాదని, అందుకు పూర్తి బాధ్యత అధికారులు వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రతి ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో నిర్మించనున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ పనులను నాణ్యతతో కూడిన పనులను వెంటనే ప్రారంభించి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇళ్లు లేని పేదలకు ఇంటి నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. అందుకు అధికారులు లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఎంపిక ప్రక్రియలు అత్యంత పారదర్శకంగా సజావుగా నిర్వహించేందుకు ప్రత్యేకంగా కృషి చేయాలని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో రానున్న ఎండాకాలంలో నీటి ఎద్దడి రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, అవసరమైన దగ్గర మరమ్మత్తులు పూర్తి చేసేందుకు కావలసిన ప్రణాళికలను రూపొందించాలని ఎంపీడీవోలను కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రామంలో పారిశుద్ధ్యం పచ్చదనం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని గ్రామాలను సందర్శించి పంచాయతీ కార్యదర్శులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లాలోని 20 మండలాల ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# భూత్పూ ర్ పి.హెచ్.సి.ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

- పాల్కొండ లో పాఠశాల,పూర్వ ప్రాథమిక పాఠశాల(అంగన్ వాడి) తనిఖీ





**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. గురువారం భూత్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పి.హెచ్.సికి వచ్చిన రోగులతో మాట్లాడారు. పి.హెచ్.సి.లో ఓ.పి.గురించి కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు.ఓ.పి.లో నమోదైన రోగులు ఎటువంటి ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రికి చికిత్స కు వస్తున్నారు అడిగారు.గురువారం 70మంది రోగులు జ్వరం. బి.పి.,షుగర్,నీరసం,ప్రమాద కేసులు,గర్భిణీ లు,ఫుడ్ పాయిజన్, చిన్న పిల్లల కేసులు రావటం జరిగిందని వివరించారు. ఆసుపత్రి లో లేబర్ రూం ను సందర్శించి అప్పుడే నార్మల్ డెలివరీ జరిగి తల్లి,బిడ్డ క్షేమంగా ఉన్న మహిళను పరిశీలించారు. ఆసుపత్రి లో ల్యాబ్ టెక్నీషియన్,సూపర్ వైజర్ సిబ్బంది కొరత ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు.మందుల కొరత లేదని తెలిపారు. ఆసుపత్రి లో ఉన్న ప్రభుత్వ యునానీ ప్రభుత్వ వైద్య ఆరోగ్య కేంద్రం కు ప్రతి రోజూ సరాసరి 30 నుండి 35 మంది రోగులు వస్తారని తెలిపారు.

హెల్త్ వెల్నెస్ సెంటర్ ను పరిశీలించారు.వెల్ నెస్ సెంటర్ లో ఉదయం,సాయంత్రం రెండు గంటలు ఇద్దరు యోగా శిక్షకులు క్లాస్ లు నిర్వహిస్తున్నట్లు యునానీ ఆరోగ్య వైద్య కేంద్రం డాక్టర్ వివరించారు.ఆసుపత్రి లో మందులు లభ్యత గురించి తెలుసుకున్నారు. పట్టణం లో పాఠశాల, అంగన్ వాడి కేంద్రం తనిఖీ అనంతరం పాల్కొండలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ను కలెక్టర్ తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాలలో 6 వ తరగతి విద్యార్థుల చే ఇంగ్లీష్,తెలుగు పాఠ్యాంశాలు చదివించి పఠనా నైపుణ్యాలు పరీక్షించారు. విద్యార్థులకు చదవడం,రాయడం బోధించాలని,ప్రతి విద్యార్థి లో ఉన్న నైపుణ్యాలు వెలికి తీయాలని అన్నారు.కేవలం పదవ తరగతి విద్యార్థుల పట్లనే కాకుండా ప్రైమరీ తరగతి నుండి విద్యార్థులు బాగా చదివేలా శ్రద్ధ వహించాలని అన్నారు. పాఠశాల లో కిచెన్ షెడ్ నిర్మాణం కు అంచనాలు రూపొందించాలని విద్య మౌలిక సదుపాయాల సంస్థ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం పాల్కొండ పూర్వ ప్రాథమిక పాఠశాల అంగన్వాడీ ని తనిఖీ చేశారు. అంగన్వాడీ లోని ఇద్దరు పిల్లల బరువును కొలిచి పరిశీలించారు. ఒక్కరి బరువు తక్కువగా ఉండడం గమనించారు.పిల్లలకు,గర్భిణీ ,బాలింతలకు పౌష్టిక ఆహారం,గుడ్లు సక్రమంగా అంద చేయాలని,వారి బరువు,ఎత్తు పర్యవేక్షణ చేయాలని అన్నారు.అంగన్వాడీ కేంద్రం పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.కలెక్టర్ వెంట డి. ఈ. ఓ ప్రవీణ్ కుమార్,%జమీ% బాలు యాదవ్, భుత్పూర్ పి.హెచ్.సి.మెడికల్ ఆఫీసర్ డా. అబ్దుల్ రబ్ ,ప్రభుత్వ యునానీ ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డా.ఎం.డి. జహీరుద్దీన్ తదితరులు ఉన్నారు.

# నేడు,రేపు మన మహబూబ్‌నగర్ మహా నగరోత్సవం

- శిల్పారామం లో ఉదయం 10.30 గంటల నుండి రాత్రి 8.30 గంటల వరకు నిర్వహణ
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష

**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** నేడు, రేపుమన మహబూబ్ నగర్ మహా నగరోత్సవం కార్యక్రమాన్ని మహబూబ్ నగర్ పట్టణం లోని శిల్పారామం లో ఉదయం 10.30 గంటల నుండి రాత్రి 8.30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.గురు వారం జిల్లా కలెక్టర్ కలెక్టర్ కార్యాలయం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో ఈ నెల 14,15 తేదీలలో నిర్వహించనున్న మన మహబూబ్ నగర్. మహా నగరోత్సవం ఏర్పాట్ల పై కలెక్టర్ అధికారులతో చర్చించారు. వేదిక, స్టాల్ ల ఏర్పాటు, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన తదితర ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ అధికారులకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ మున్సిపాలిటీ మహబూబ్ నగర్ కార్పొరేషన్ గా ఏర్పాటు సందర్భంగా మహబూబ్ నగర్ కార్పొరేషన్ ఆద్వర్యం లో ఈ నెల 14, 15 తేదీల్లో రెండు రోజులు ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఫన్ గేమ్స్, మూవీ నైట్, మార్కెట్ స్టాల్ లు, ఫుడ్ స్టాల్ లు, సాంస్కృతిక, ఎంటర్టైన్మెంట్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమం కు ఎంట్రీ ఉచితమని, మహబూబ్ నగర్ పట్టణం లోని పుర ప్రముఖులు, ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు - బిఎస్ఐ శంషుద్దీన్



**చారకొండ, మేజర్ న్యూస్ :** అటోలో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కఠిన చర్యలు తీసుకొంటామని ఎస్ఐ శంషుద్దీన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జాతీయ రహదారి టోల్ ప్లాజా వద్ద ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎస్ఐ శంషుద్దీన్ మాట్లాడుతూ ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే ప్రమాదాలు చోటు చేసుకొంటాయని అన్నారు. వాహనదారులు రోడ్డు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. మధ్యం సేవించి వాహనాలు నడిపితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ద్వీచక్ర వాహనదారులు హెల్మెంట్ తప్పనిసరిగా దరించాలని అన్నారు. వాహనదారులు తమ వెంట వాహనానికి సంబంధించిన ఆర్సీ, ఇన్సురెన్సూ, పోల్యుషన్, డ్రైవింగ్ లైసెన్సు తదితర పత్రాలను ఉంచుకోవాలని ఎస్సై శంషుద్దిన్ సూచించారు. మైనర్లు వాహనాలు నడుపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎస్ఐ వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

### నూతన విగ్రహ ప్రతిష్టాపన చేసిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో పోచమ్మ,పరుశరాముల విగ్రహ మూర్తుల ప్రతిష్టాపన,ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రాచాల పాఠశాల అభివృద్ధికి విరాళం ఇచ్చిన పూర్వ విద్యార్థులు



**మేజర్ న్యూస్, అడ్డాకుల:** అడ్డాకుల మండల పరిధిలోని రాచాల ఉన్నత పాఠశాలలో 1988 సంవత్సరంలో చదివిన పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు గురువారము పాఠశాల అభివృద్ధికై రూ. 16,000లు ప్రధానోపాధ్యయుడు ఫయాజుద్దీన్ కు అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎస్.రాఘవ రెడ్డి, వెల్టూరు వి.శ్రీనివాసులు, నరేందర్, లక్ష్మణ్, ఎస్. శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు రాజావలి దర్గా ఉర్సు ఉత్సవాలు

### మతసామరస్యానికి ప్రతీకగా రాజావలి ఉర్సు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలోని రాజావలి దర్గా ఉర్సు ఉత్సవాలు నేటి నుంచి మూడు రోజులపాటు జరుగన్నున్నావి. ఉర్సు ఉత్సవాలను పురస్కరించుకొని పురపాలక కమిషనర్ రవిబాబు ఆధ్వర్యంలో దర్గా ఆవరణ చుట్టు సిబ్బందిచే పరిసరాలను పరిశుభ్రం చేయించారు. అలాగే దర్గా ఉర్సు నిర్వాహకులు దర్గాను ప్రత్యేకంగా విద్యుత్ అలంకరణతో అలంకరించి ప్రత్యేక ఏర్పాట్లను చేయించారు. దర్గా నుంచి ప్రధాన రహదారి ఇరువైపుల విద్యుత్తు లైట్లతో ఏర్పాట్లను చేశారు. ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలను కల్పించారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు దూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రాజావల్లి దర్గాకు తమ తమ మొక్కుబడులను చెల్లించేందుకు విచ్చేయుచున్నారు. మతసామారస్యానికి ప్రతీకగా జరుపుకునే ఈ ఉరుసు ఉత్సవాలలో అన్ని మతాలవారు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలను చేస్తారు. నేడు (శుక్రవారం) జరిగే గందోత్సవం లో రాజావలి దర్గా నమూనాతో దర్గా కమిటీ నిర్వాహకులు పట్టణంలో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహిస్తున్నారు. ఈనెల 15 న సాయంత్రం 6 గంటలకు సర్దార్ ఊరేగింపు, రాత్రి 9 గంటలకు ఖవ్వాలి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ ఉర్సు ఉత్సవాలకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, టి పి సి సి అధికార ప్రతినిధి, కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ లు పాల్గొనుచున్నారని తెలిపారు. అలాగే ఈనెల 16న రాజావలి దర్గా ఆవరణలో ఆల్ ఇండియా కృష్ణా మహేష్ ప్రజాసేన జాతీయాధ్యక్షుడు ఖాదర్ గోరి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దర్గా కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# పల్లెల ప్రగతి తోనే తెలంగాణ రాష్ట్రం పురోభివృద్ధి

- నియోజకవర్గంలో అంతర్గత రోడ్లకు మహర్దశ
- అభివృద్ధికి పట్టం కడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ





**లింగాల, మేజర్ న్యూస్:** పల్లెల ప్రగతితోనే తెలంగాణ రాష్ట్రం పురభివృద్ధి చెందుతుందని అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టిందని, కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అంతర్గత రోడ్లకు మార్దశ వచ్చిందని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలో సుడిగాలి పర్యటన చేశారు. అవుసలి కుంట గ్రామంలో రైతులకు స్పింక్లర్లు పంపిణీ చేశారు. అంబటిపల్లి, ధారారం, కేసి తాండ జిలుగుపల్లి తదితర గ్రామాలలో సిసి రోడ్ల కు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో గ్రామాల సర్వతో ముఖాభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజా పాలన సాగుతుందని అన్నారు. అభివృద్ధికి పట్టం కడుతున్న కాంగ్రెస్ పాలనలో సంక్షేమ పథకాల ఫలాలు ఏదో ఒక రూపంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయని అన్నారు. అభివృద్ధిని చూడలేక ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని విమర్శించారు. మెరుగైన రవాణా సౌకర్యాన్ని ప్రజలకు అందించడానికి అచ్చంపేట నియోజకవర్గంలో 173 కోట్ల నిధులతో బీటీ రోడ్లను ఆయా గ్రామాలలో ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. 58 కోట్ల నిధులతో మారుమూల గ్రామాలు, తాండాలలో సీసీ రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. నల్లమలవాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చురుకుగా సాగుతున్నాయని అందులో భాగంగానే లింగాల మండలంలో వివిధ గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. పరిపాలన సౌలభ్యం కోసం నియోజకవర్గంలో ఏర్పడిన గ్రామపంచాయతీలకు పక్కా భవనాలను దశలవారీగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కొండలరావు, మండల వర్కింగ్ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ, పట్టణ అధ్యక్షురాలు విజయలక్ష్మి సత్రాం రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇసుక అవసరం ఉన్నవారు మన ఇసుక వాహనం ద్వారానే తీసుకోవాలి...

- దళారులను ఆశ్రయించవద్దు...
- ప్రజలకు ఏమైనా సమస్యలు తలెత్తితే కంట్రోల్ రూమ్ కు 08545 - 233525 కి ఫోన్ చేసి సేవలుపొందవచ్చు ...
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి...



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా ప్రజల అవసరం మేరకు మన ఇసుక వాహనం ద్వారా ఇంటి వద్దకే ఇసుక సరఫరా చేయడం జరుగుతుందని, ఇసుకకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే ప్రజలు కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడు ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు వనపర్తి జిల్లాలో అక్రమ ఇసుక వ్యాపారం చేసేవారి పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో 12 ఇసుక రీచ్ లు ఉన్నాయని, గృహ నిర్మాణాలు చేపడుతున్న జిల్లా ప్రజలకు మన ఇసుక వాహనం ద్వారా తక్కువ ధరకే ఇసుక ఇంటి వద్దకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. ఇసుకకు సంబంధించి ఏమైనా సమస్యలు ఎదురైనట్లయితే ఐ డి ఓ సి లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 08545-233525 కు కాల్ చేసి తెలపవచ్చని చెప్పారు. నేరుగా వచ్చి సమస్య తెలియజేయాలనుకునేవారు ఐడిఓసి లోని రూమ్ నెంబర్ 115 కి వచ్చి తమ సమస్యలను తెలియజేసి సహాయం పొందవచ్చు అని చెప్పారు. ఉదయం ఆరు గంటల నుంచి, సాయంత్రం 6 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.. - జిల్లా రావుల గిరిధర్




**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** హైడ్ క్రాఫ్ట్ ఏదైతే చేతివృత్తుల వారి నైపుణ్య అయినా హ్యాండ్ క్రాఫ్ట్ హైదరాబాద్ మరియు వనపర్తి జిల్లా స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో స్వర్ణకారులకు సైబర్ నేరాల అవగాహన కార్యక్రమం గురువారం రోజు వనపర్తి జిల్లా కేంద్రంలోని బ్రహ్మంగారి గుడిలో సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాల అవగాహన కార్యక్రమానికి వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... సైబర్ నేరాల పట్ల స్వర్ణకారుల ప్రభుత్వంగా ఉండాలని ఎస్పీ గారు అన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా బ్యాంకు, ఆన్లైన్ మోసాలు, సోషల్ మీడియా, ఫేస్బుక్, ఫోన్ కాల్స్, వాట్సాప్, లింకులు పట్ల జాగ్రత్తగా ఉండాలని వారు సూచించారు సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేస్తూ వ్యక్తిగత సమాచారంతో సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారని అటువంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని వారు అన్నారు వ్యక్తిగత సమాచారం చోరీ చేయడం నష్టాలు కలిగించడం వంటి సంఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వారు అన్నారు అంతేకాక రోజువారి వాడే మొబైల్స్ లో ల్యాప్టాప్ల ద్వారా మన డేటాని హ్యాక్ చేసి పలు రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండటానికి డైజేషన్ ఫౌండేషన్, గూగుల్ సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఎస్పీ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాజీ మున్సిపల్ వార్డు కౌన్సిలర్ బ్రహ్మాచారి వనిత జ్యోతి అధ్యక్షురాలు ఏకే ఖమర్ రహమాన్స్వర్ణకార సంఘాల ప్రతినిధులు మరియు స్వర్ణకారులు పాల్గొన్నారు.

## విద్యార్థి క్లాస్ రూమ్ లో ఉండగానే తాళం ఘటనలో ఎంఈఓ విచారణ



**లింగాల,మేజర్ న్యూస్:** సమాజానికి మార్గదర్శకులుగా నిలిచే ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ తమ విధి నిర్వహణ పట్ల బాధ్యతయుతంగా మెలగాలని మండల విద్యాశాఖ అధికారి బషీర్ అహ్మద్ సూచించారు. లింగాల మండల పరిధిలోని శాయిన్ పేట గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థి తరగతి గదిలో ఉండగా తాళం వేసిన ఘటనపై గురువారం ఎంఈవో బషీర్ అహ్మద్ ఉపాధ్యాయులు, గ్రామస్తులతో విచారణ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బుధవారం సాయంత్రం పాఠశాల విడిచిన తర్వాత 1వ తరగతి విద్యార్థి శరత్ ఇంటికి రాకపోవడంతో పది నిమిషాలు వేచి చూసిన శరత్ తండ్రి మల్లేష్ పాఠశాల వద్దకు వెళ్ళి పరిశీలిస్తూ కిటికీ దగ్గరికి వెళ్లి తరగతి గదిలో చూడగా బాలుడు నేలపై నిద్రపోతున్న ట్లు గుర్తించిన విద్యార్థి తండ్రి గది తాళం పగలగొట్టి శరత్ ను ఇంటికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఇది వాస్తవంగానే జరిగినట్లు విచారణలో తేలిందన్నారు. సాయంత్రం స్టడీ అవర్స్ లో విద్యార్థులు అందర్నీ పాఠశాల ఆవరణలో కూర్చొని పెట్టి చదివించడం జరిగిందని తెలిపారు. ప్రతిరోజు తరగతిగది లో విద్యార్థులు లేరని నిర్ధారించుకున్న తర్వాతనే గదులకు తాళాలు వేస్తారని తెలిపారు. విద్యార్థి తరగతి గదిలో ఉన్నట్లు గుర్తించకుండా పొరపాటుగా తరగతి గదికి తాళం వేశారని,ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటూ విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేయాలని అన్నారు. మండలంలో విద్యాభివృద్ధికై పాఠశాలలను తనిఖీ చేసి ఉపాధ్యాయులకు ఎప్పటికప్పుడు సూచనలు సలహాలను ఇస్తున్నట్లు తెలిపారు.

## పి యు లో వివిధ విభాగాలకు ప్రిన్సిపాల్స్ నియామకం



**మహబూబ్ నగర్ పి యు మేజర్ న్యూస్:** పాలమూరు విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలకు ప్రిన్సిపల్సను నియమిస్తూ, గురువారం విసి జిఎన్ శ్రీనివాస్ నియామక పత్రం అందజేశారు. యూనివర్సిటీ పీజీ కాలేజీ ప్రిన్సిపాల్ గా మైక్రో బయాలజీ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డిని నియమించారు. డాక్టర్ మధుసూదన్ రెడ్డి ప్రస్తుతం ఐక్యూఏసి డైరెక్టర్గా కొనసాగుతున్నారు. సంయుక్త సంచాలకులుగా డాక్టర్ విజయలక్ష్మిని నియమించారు. ఫార్మసీ కాలేజీ ప్రిన్సిపల్ గా డాక్టర్ రవికాంత్ ను నియమించారు. కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ గా డాక్టర్ అదేర్ల కరుణాకర్ రెడ్డిని నియమించారు.

## నేడు శివ స్వాముల మహా పడిపూజ

### అమరచింతలో శ్రీ శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ శివ స్వామి మహా పడిపూజ

**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీలోని శ్రీకృష్ణ నగరంలో వెలసిన శివాలయంలో నేడు (శుక్రవారం) శ్రీ శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ శివ స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు శివానందయ్య, గురు స్వామి కొట్టం విష్ణువర్ధన్ రెడ్డి లు తెలిపారు. శివాలయంలో ఉదయం 6 గంటలకు బిందె సేవ అభిషేకం, పల్లకి సేవ, కలశపూజ, గణపతి పూజ, అభిషేకం అనంతరం శివ స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శివ స్వాములు గత 41 రోజులుగా శివమాల ధరన ధరించి కఠోర ఉపవాస దీక్షలతో ఉండి శివునికి ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు. మహా పడిపూజ కార్యక్రమంలో శివ స్వాములు మండలంలోని శివ స్వాములు అందరూ అధిక సంఖ్యలో పాల్గొనుచున్నారని ఆలయ అర్చకులు తెలిపారు. మహా పడిపూజ అనంతరం భక్తులకు అన్నదాన ప్రసాదం కావిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 15న శివాలయంలో ప్రత్యేక పూజలను చేస్తున్నట్లు గిరిజా కళ్యాణం, ఉత్సవ మూర్తుల ఊరేగింపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మహా పడిపూజ, గిరిజా కళ్యాణం లను విజయవంతం చేయాలని కోరారు.

## విద్యార్థులకు పోటీలు




**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ డే సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు రీడింగ్ రైటింగ్ పోయెమ్స్ పోటీలను నిర్వహించారు అనంతరం బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో హెచ్ ఎం టి రాందేవ్ రెడ్డి ఇంగ్లీష్ ఉపాధ్యాయులు గుణవతి శేషయ్య డాక్టర్ ధర్మరాజు విద్యార్థులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల సమీపంలో మోటార్ సైకిల్ పై వెళ్తున్న వ్యక్తిని వెనక నుండి వస్తున్న కారు ఢీ కొట్టి ఆ వ్యక్తి గాయాలు చేసిన సంఘటన చోటు చేసుకున్నది హెడ్ కానిస్టేబుల్ పరంధాములు తెలిపిన వివరాల మేరకు మండల కేంద్రంలోని బండమీది తాండకాత్రావత్ అంజు సబ్ స్టేషన్ లో ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు అయితే బుధవారం సాయంత్రం గోపాల్పేటకు వస్తుండగా కస్తూరిబా పాఠశాల సమీపం ఆర్ అండ్ రోడ్డు పైన వస్తుండగా రేవల్లి మండలం చీరిక పల్లి గ్రామానికి చెందిన గడ్డి గోవుల మహేష్ అనే వ్యక్తి తన కారుతో గ్రామం నుంచి వస్తూ వెనుక నుంచి మోటార్ సైకిల్ ను వెనుక నుంచి ఢీకొట్టడంతో తలకు బలమైన గాయాలు కావడంతో అతనిని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు అనంతరం భార్య కాత్రావత్ సువర్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళకు తీవ్ర గాయాలు



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండలంలోని మూస్తేపేట్ గ్రామానికి చెందిన హరిజన్ మాణిక్యమ్మ తన వ్యవసాయ పనులు ముగించుకుని తిరిగి ఇంటికి చేరుకునే క్రమంలో ముస్తపేట గేటు దగ్గర రోడ్డు దాటే క్రమంలో ఒక ద్విచక్ర వాహనం వచ్చి ఢీకొట్టడం జరిగింది స్థానికులు 108 సమాచారం సమాచారం అందుకున్న మద్దూరు 108 అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని , ప్రమాదంలో గాయపడ్డ మహిళని అంబులెన్స్ లోని తీసుకొని,టెక్నిషన్ రాజ్ కుమార్ ప్రాథమిక చికిత్స చేస్తూ, మెరుగైన వైద్యం కోసం నారాయణపేట జిల్లా ఆస్పత్రికి తరలించడం జరిగింది.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం..





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రైతులను.. రైతు అనుబంధం ఉపాధి మార్గాలను బలోపేతం చేసి అన్నదాతలను ఆదుకోవడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ బీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. వనపర్తి నియోజకవర్గంలోని ఎంపిక చేసిన మూడు గ్రామాలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాలను వనపర్తి శాసనసభ్యులు గౌరవ ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాల మేరకు గురువారం వనపర్తి మండలం పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరైనట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు,ఇప్పటికే వనపర్తి నియోజకవర్గంలోని ఎంపిక చేసిన మూడు గ్రామాలలో ఉచిత పశువైద్య శిబిరాలను ఏర్పాటు చేసి రైతులకు ఉచిత మందుల తో పాటు ఉచిత చికిత్సలు నిర్వహించడం జరిగిందని అంతరించిపోతున్న పశుసంవర్ధక శాఖను బలోపేతం చేయడమే లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాలలో పశు సంతతి పెంచుకోవడానికి రైతుల అవగాహన కల్పిస్తూ రైతులను ప్రోత్సహించడం జరుగుతుందని ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నారు.ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం రైతు ప్రభుత్వంగా రైతుల కోసం పరితపిస్తూ పని చేస్తుందని అన్నారు, ఈ పశువైద్య శిబిరాలు గ్రామాలలో రైతులకు ఎంతో దోహదపడుతున్నాయని పశువులు వ్యవసాయానికి వెన్ను దండుగా నిలుస్తున్నాయని అన్నారు, అలాంటి పశు సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఎంతైనా ఉందని ఎమ్మెల్యే సందర్భంగా అన్నారు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ గొప్ప కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ఆయన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఒకపక్క మార్కెట్ యార్డ్ కు ధాన్యాన్ని తరలిస్తున్న రైతులకు గిట్టుబాటు ధరతోపాటు ఎలాంటి మోసాలకు పాల్పడకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని మార్కెట్ యార్డ్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కష్టాలు నష్టాలు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వనపర్తి పశు సమర్ధక శాఖ జెయింట్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి కిరణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శారద, గోపాల్ నాయక్, శాంతన్న వివిధ గ్రామాల ప్రజలు పెద్దగూడెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆ గ్రామ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పెట్టగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు వనపర్తి నియోజకవర్గ ప్రజలకు రైతులకు మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు.

# వెలటూర్ లో సీసీ కెమెరాల ఏర్పాటు..





**పెద్దమందడి మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ గ్రామాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకొని భద్రతను పెంచుకోవాలని ప్రజల ఎస్సై యుగంధర్ రెడ్డి మండల ప్రజలకు నాయకులకు పిలుపునిచ్చారు.. వెలటూర్ గ్రామం నుండి ప్రధాన ప్రధాన జాతీయ రహదారి ఎన్ హెచ్ 44, మూడు కిలోమీటర్ల ప్రయాణం. గతంలో ఎస్పీ అపూర్వ రావు శాంతిభద్రతలో భాగంగా, గ్రామంలో అపరిచిత వ్యక్తులు తిరిగిన, దొంగతనాలు జరగకుండా, శాంతిభద్రతలో భాగంగా గ్రామంలో నిఘా నేత్రాలు లాంఛనంగా ప్రారంభించినప్పటికీ అవి కొన్ని రోజులు మాత్రమే పని చేశావి. తర్వాత పట్టించుకునే వారు లేక నిఘా నేత్రాలు నిరు ఉపయోగంగా మూలన పడ్డాయి. గ్రామంలో అప్పుడప్పుడు దొంగతనాలు జరుగుతుండడంతో, గ్రామస్తులు బయందోళనకు గురై, నిఘా నేత్రాలు అమర్చాలని స్థానిక ప్రజలు ప్రస్తుత ఎస్ఐ కి వివరించడం జరిగింది. ఒకవైపు వరుసగా జరుగుతున్న దొంగతనాలను దృష్టిలో పెట్టుకుని, గ్రామస్తుల మేరకు, స్థానిక పెద్దమందడి ఎస్ఐ వెంటనే ఆరు సీసీ కెమెరాలను నేషనల్ హైవే దగ్గర (స్టేజ్) సమీపంలో అమర్చడం జరిగింది. ఇదివరకు ఉన్న సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయకపోవడంతో గ్రామంలో చిన్న చిన్న దొంగతనాలు అప్పుడప్పుడు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వెలటూరు గ్రామం మీదుగా, వివిధ గ్రామాల ప్రజలు, వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. ఈ సీసీ కెమెరాలు అన్నింటిని అనుసంధానంగా ప్రత్యేకంగా పోలీస్ స్టేషన్లో లింక్ అప్ చేయడం జరిగింది. స్థానిక పోలీస్ స్టేషన్లో గ్రామాల్లో ఎవరైనా అపరిచిత వ్యక్తులు, సంచరిస్తుంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో గుర్తించడం జరుగుతుంది అని, ఇకనుంచి దొంగతనం చేయాలన్న, సీసీ సీసీ కెమెరా నుండి తప్పించుకునే మార్గం లేదని, తప్పు చేసిన వాళ్ళకి శిక్ష తప్పదని ఎస్ఐ అన్నారు. నేరాల నియంత్రణతో పాటు మండల కేంద్ర ప్రజలు రక్షణ, భద్రతే లక్ష్యంగా పోలీసులు ప్రజల భాగస్వామ్యంతో విన్నుత కార్యక్రమానికి శ్రీకారం చుట్టి సీసీ కెమెరాలను ప్రధాన కూడళ్లను ఎంపిక చేసి ఏర్పాటు చేస్తున్నారు. **దాతల సహకారం అభినందనీయం :** ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని, అలాంటి కెమెరాలు అవసరమైన చోట లేకపోవడం, ఉన్నచోట్ల సరిగా పనిచేయకపోవడంతో ఏదైనా అవాంఛనీయ ఘటనలు జరిగినప్పుడు నేరస్తులను గుర్తించడం పోలీసులకు సవాల్ గా మారిందని, ఫలితంగా కేసులు నెలలు ఏళ్ల తరబడి పెండింగ్లో ఉంటున్నాయని, ఈ మధ్యకాలంలో గ్రామంలో దొంగతనాలు జరుగుతున్నాయని, గ్రామస్తుల ఫిర్యాదు మేరకు నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరా లు చాలా పని చేస్తాయని ఎస్ఐ అన్నారు. వెల్టూరు స్టేజ్ దగ్గర ఎస్సై పిలుపునిచ్చిన వెంటనే వ్యాపారస్తులు, దాతలు ముందుకు వచ్చి సహకరించి విరాళాలు అందించడం అభినందనీయం అని పెద్దమందడి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.యుగంధర్ రెడ్డి అన్నారు.

## ఉపాధిహామీ నిధులను దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు



**చారకొండ: మేజర్ న్యూస్ :** మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులను దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకొంటామని ఆడిషనల్ డీఆర్డీవో రాజేశ్వరి అన్నారు. గురువారం మండలంలోని మర్రిపల్లిలో సామాజీక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆడిషనల్ డీఆర్డీవో రాజేశ్వరి హజరై మాట్లాడారు. మండలంలో 1/4/2023 నుంచి 31/3/2024 వరకు ఎన్ఆర్జీఎస్ పనులకు రూ.2,5,90 కోట్లు నిదులకుగాను మండలంలో 17 గ్రామాల్లో సామాజిక తనికీ నిర్వహించడం జరిగిందని అన్నారు. మండలంలో ఎన్ఆర్ఆజీఎస్ పనుల్లో రూ.57,666 వేలు దుర్వినియోగం అయినట్లు పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, పీల్డ్ అసిస్టెంట్లకు రూ.28 వేలు ఫెనాల్టీ విదించడం జరిగిందని అన్నారు. ఉపాధి పనులపై నిర్లక్షం వహించోదని అన్నారు. దుర్వినియోగం అయిన నిధులను రికవరి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీడీ చంద్రశేఖర్, ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్, ఎంపీవో వెంకటేష్, ఏపీవో లక్ష్మయ్య, డీవీవో నసీరోద్దిన్, ఏవీవో రాజు, అంబుడ్స్ పర్సన్ జంగయ్య, ఈసీ రవి, పంచాయతీ కార్యదర్శులు గణేష్ ,రవిశంకర్, శ్రీను, పవన్ కుమార్, చెన్నకేశవులు, రవి, శ్రీ దత్త ,మల్లేష్ ,శ్రావణ్ కుమార్ నసీన ,శ్రీ ఫణి ,టీఏలు, ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి దొంగలు హల్ చల్





**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ :** దామరగిద్దమండలంలోని ఉల్లిగుండం గ్రామంలో బుధవారం అర్ధరాత్రి చంద్రోల్ల వెంకటప్ప ఇల్లు తాళం పగలగొట్టి ఇంట్లో బీరువాలు విరగ్గొట్టి ఒక్క లక్ష ఇరవై వేల నగదు ఒక తులం బంగారు దొంగతనం చేయడం జరిగింది. ఈ ఇల్లే కాకుండా ఇంకా కొన్ని ఇళ్ళని తలుపులు కొట్టగా గ్రామస్తులు గమనించి వారిని వెంబడించగా వారితో పాటు తీసుకొచ్చిన ద్విచక్ర వాహనం %ఖూ 32 నూ% 7310 నంబర్ గల వాహనాన్ని అక్కడే వదిలేసి పారిపోవడం జరిగింది. దీనికి సంబంధించిన స్థానికులు 100కు డయల్ చేయగా వెంబడే స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ఏఎస్ఐ అరుణ్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టి దర్యాప్తు చేస్తామని చెప్పారు. ఇదిలా ఉండగా ఈ గ్రామం నుంచి మూడు రోజుల క్రితం ఎద్దుల బండి లపై మన్యంకొండ బ్రహ్మోత్సవాలకు వెళ్లడం జరిగింది దీని అదులుగా చూసుకొని దొంగతనాన్ని చేసినట్టు స్థానికులు తెలుపుతున్నారు ఈ విషయం భాదితులు గురువారం సాయంత్రం స్టేషన్ లో పిర్యాదు చేసినట్లు సమాచారం.

## భారత కోకిల జయంతి వేడుకలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** భారత కోకిల సరోజినీ నాయుడు మహిళల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోషి అన్నారు. గురువారం సరోజినీ నాయుడు జయంతి పురస్కరించుకుని కున్సి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్లభాష దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి దేశంలో తొలి మహిళా గవర్నర్ గా ఆమె పనిచేశారని పేర్కొన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సమాజసేవకురాలుగా దేశానికి మరియు సాహిత్య రంగానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. అంతకుముందు విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించగా గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం ఆంగ్ల భాష ఉపాధ్యాయులు నరేందర్ కు పాఠశాల బృందం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుస్మిత, సౌమ్య,భారతి నరేందర్, నర్సింహులు, ఖాసీం ఆలీ, రమేష్, అశ్విని, నర్సిములు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాపనపల్లి వెంకటేశ్వర దేవాలయాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ



**నారాయణ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని బాపాన్ పల్లి గ్రామ శివారు లో ఉన్న వేంకటేశ్వర ఆలయాన్ని పేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివకుమార్ రెడ్డి యాల్స్ న్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ పరిపూర్ణ దర్శించుకోవడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దేవాలయ రోడ్డు పనుల గురించి అక్కడున్న వాటర్ సమస్య దేవాలయ ఎండోమెంట్ విషయాల గురించి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది అక్కడున్న రైతు సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు నుంచి రైతులకు వ్యవసాయానికి నీరు అందిస్తామనిప్రాజెక్టు విషయంలో రైతులు సహకరించాలన్నారు ఆలయ అభివృద్ధి కొరకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పడం జరిగింది కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ ను సందర్శించిన వరల్డ్ టీము

### గర్భిణీ స్త్రీలకు అని రకాలుగా సౌకర్యాలు అందించాలి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని గురువారం నాడు.వరల్డ్ టీం. వైద్య బృందం వారు. సందర్శించి ముఖ్యంగా గర్భిణీ స్త్రీల సంబంధించి అన్ని రకాలుగా సౌకర్యాలు అందుతున్నాయా లేదా. ప్రతి ఆశా కార్యకర్త ఇంటికి వెళ్లి గర్భిణీ స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని. వారు ఆశ వర్కర్లను డాక్టర్ గారిని అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో.జిల్లా వైద్య అధికారి పద్మజ %ఎఅశీ.ఎతీ%.శరత్ చంద్ర . మెడికల్ . సిహెచ్ఓ పరంకుశం శ్రవణ్. సోనిక.విశాల్.సుభాష్.పవన్ కుమార్ .మహేష్.రమేష్ .కిషన్.హన్వస్..ఆశావర్కర్ల. తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వదించిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** రంగారెడ్డిగూడ గ్రామనికి చెందిన బైరామోని మధుసూదన్ వివాహ వేడుకలో పాల్గొని,వధువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు.తెలియజేసిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి,పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు యూత్ వింగ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే అడ్డుకోకుంటేనే అర్హులకు న్యాయం

- ఉదండాపూర్ పరిహారంలో పంపిణీలో భారీ అక్రమాలు
- అక్రమార్కుల ఖాతాల్లోకి మళ్లిన కోట్ల రుపాయలు
- బీఆర్ఎస్ నేతలు సర్వే ఎందుకు వద్దంటున్నారు
- స్వార్థంతోనే సర్వే ను అడ్డుకుంటున్న బీఆర్ఎస్ నేతలు
- ప్రాజెక్టు పనులను అడ్డుకుంటే సహించేది లేదు
- ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** ప్రభుత్వం నిర్వహించే సర్వేను అడ్డుకోకుంటేనే వల్లూరు, ఉదండాపూర్ లో అర్హులైన నిర్వాసితులకు నిజంగా న్యాయం జరుగుతుందని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉదండాపూర్ కు చెందిన పలువురు నిర్వాసితులు గురువారం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని కలిసి భూ పరిహారం పంపిణీలో జరిగిన అక్రమాలపై ఫిర్యాదు చేశారు. ఈ విషయంగా అధికారులు కలిసి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ప్రయోజనం లేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. నిర్వాసితులు ఈ అక్రమాలకు సంబంధించిన పలు ఆధారాలను కూడా చూపించడంతో ఆయన స్పందించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉదండాపూర్ రిజ్వాయర్ లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు భూ పరిహారం చెల్లింపులోనూ, పునరావాసం ప్యాకేజీ ఇవ్వడంలోనూ జరిగిన అక్రమాలపై అధికారులు మరోసారి పునర్విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు. బీఆర్ఎస్ నేతలు తాము చేసిన అక్రమాలు బయటపడతాయన్న భయంతోనే ఉదండాపూర్ లో సర్వే జరగకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. తమ స్వలాభం కోసం ప్రాజెక్టు పనులను అడ్డుకుంటే సహించేది లేదని హెచ్చరించారు. ఉదండాపూర్ రిజర్వాయర్ లో ముంపునకు గురయ్యే భూములకు పరిహారం చెల్లించడంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని చెప్పారు. భూమి ఒకరిది అయితే దానికి సంబంధించిన పరిహారం ఇంకొకరి ఖాతాల్లోకి జమ చేసారని ఈ కారణంగా నిజమైన బాధితులు పరిహారం కోసం ఇప్పటికీ అధికారుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. ధరణిలో పేర్లు, పట్టా పాసుపుస్తకాలు ఒకరి పేరిట ఉంటే దానికి సంబంధించిన పరిహారాలు ఇంకొకరి పేరిట జమ చేసారన్నారు. భూమి ఒకరిదైతే పరిహారాలు ఇంకొకరి చెల్లించిన సంఘటనలు అనేకం జరిగాయని పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వ గైరాన్ భూములను కూడా పట్టా భూములుగా చూపించి పరిహారాలు దండుకున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు ఈ విధంగా కోట్లాది రూపాయల ప్రభుత్వ సొమ్మును దిగమింగారని ఆరోపించారు. గైరాన్ భూములకు చెందిన పరిహారాలు బీఆర్ఎస్ నేతల ఖాతాల్లోకి జమ చేసారని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులతో పాటుగా అప్పట్లో ఉన్న ఎమ్మార్వో, ఆర్ఐ కూడా అక్రమార్కులకు సహకరించి ప్రభుత్వ సొమ్మును దోచిపెట్టారని అనిరుధ్ రెడ్డి దుయ్యబట్టారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించి తాండాలు, వల్లూరు గ్రామాల్లో సర్వే పూర్తి కాగా ప్రస్తుతం ఉదండాపూర్ లో ఈ సర్వే జరగకుండా బీఆర్ఎస్ నాయకులు అడ్డుకుంటున్నారని విమర్శించారు. ఉదండాపూర్ లో బినామీ వ్యక్తుల పేర్లు చేర్చి ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టాలని బీఆర్ఎస్ నాయకులు చేసిన కుట్రలు బయటపడతాయనే ఉద్దేశ్యంతోనే విచారణ జరగకుండా అడ్డుకుంటున్నారని అనిరుధ్ రెడ్డి ఆరోపించారు. ఉదండాపూర్ పరిహారం పంపిణీలో జరిగిన అక్రమాలను గురించి తాను అసెంబ్లీలో కూడా లేవనెత్తుతానని వెల్లడించారు. పునరావాసం ప్యాకేజీకి సంబంధించి పరిహారం పెంపు కోసం తాను కృషి చేస్తున్నానని చెప్పారు. అయితే బీఆర్ఎస్ నేతలు ఈ విషయాన్ని కప్పిపుచ్చి ప్రాజెక్టు పనులను అడ్డుకోవాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఉదండాపూర్ భూ పరిహారం పంపిణీలోజరిగిన అక్రమాలపై తక్షణం పుర్విచారణ చేయాలని డిమాండ్ చేసారు. ఈ అక్రమాలకు ఊతమిచ్చిన అప్పటి ఎమ్మార్వో, ఆర్ఐల పాత్రపై కూడా విచారణ చేయాలని కోరారు. ఈ అక్రమాలకు పాల్పడింది ఎంతటి వారైనా వారిపై చర్యలు తీసుకోవాలని, నిజమైన బాధితులకు న్యాయం చేయాలని అనిరుధ్ రెడ్డి అధికారులను కోరారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కళాశాలలో సైబర్ భద్రతపై వన్డే ఆన్లైన్ వర్క్ షాప్



**మహబూబ్ నగర్ పీయూ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళ డిగ్రీ అటానమస్ కళాశాలలో గురువారం తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం సైబర్ భద్రతపై వన్డే ఆన్లైన్ వర్క్ షాప్ నిర్వహణలో భాగంగా కళాశాలలోని బోధన మరియు బోధ నేతర సిబ్బంది ఒకరోజు కార్యాశాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ,పాన్ ఇండియా స్థాయిలో భారీ సైబర్ సెక్యూరిటీ అవగాహన ప్రచార నేపథ్యంలో భాగంగా దేశవ్యాప్తంగా బాధ్యతయుతమైన ఇంటర్నెట్ వినియోగాన్ని ప్రోత్సహిస్తూనే సురక్షితమైన ఆన్లైన్ పద్ధతులు, సైబర్ భద్రత కీలక సైబర్ బెదిరింపులు మరియు సమర్థవంతమైన ఉపశమన వ్యూహాలపై ఇంటర్నెట్ వినియోగదారులకు విస్తృత అవగాహన కల్పించడం ఈ ప్రచార లక్ష్యం అంటూ ఆన్లైన్లో సురక్షితంగా ఉండటం, డిజిటల్ వినియోగదారులకు అవసరమైన సైబర్ భద్రత పద్ధతులు అనేవి వ్యక్తులు మరియు సంస్థలు ఇంటర్నెట్ను ఉపయోగిస్తున్నప్పుడు తమను తాము రక్షించుకోవడానికి ఉపయోగించే వ్యూహాలు మరియు పద్ధతులను సూచిస్తూ సైబర్ దాడులు, గుర్తింపు దొంగతనం, మోసాలు వంటి సంభావ్య ముప్పుల గురించి తెలుసుకోవడం మరియు ఒకరి డిజిటల్ పాస్వర్డ్ సురక్షితంగా ఉందని నిర్ధారించుకోవడం అలాగే ఈ వర్క్ షాప్ ఆపదలను నివారించడానికి మరియు సురక్షితమైన ఆన్లైన్ అనుభవాన్ని సాంకేతికతను సురక్షితంగా మరియు బాధ్యతాయుతంగా ఉపయోగించడం వంటి విషయాల పట్ల మా కళాశాల సిబ్బంది అవగాహన ఏర్పరచుకోవడం జరిగిందని ప్రస్తుతం ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తున్న కొద్ది సైబర్ మోసాలు అంతకంతకు పెరుగుతున్నాయి అన్నారు.అమాయకుల్ని టార్గెట్ చేసుకొని సైబర్ కేటుగాళ్లు రెచ్చిపోతున్నారు ఏమాత్రం అనుమానం రాకుండా ఖాతాల్లో డబ్బును ఊహకందని రీతిలో లూటీ చేసేస్తున్నారు సైబర్ మాయాజాలంతో సామాన్యులనే కాదు ప్రముఖుల్ని సైతం బురిడీ కొట్టిస్తున్న అనేక ఘటనలు వెలుగు చూస్తున్నయి. ఈ నేపథ్యంలో సైబర్ భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచి మోసాల బారిన పడకుండా తెలంగాణ ప్రభుత్వం సైబర్ భద్రతపై ముఖ్యంగా ఉద్యోగస్తుల్లో అవగాహన పెంచడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్. పద్మ అనురాధ, అమీనా ముంతాజ్ జహాన్, డాక్టర్.శ్రీదేవి, ప్రకాష్, డాక్టర్ లక్ష్మీనరసింహారావు పాల్గొన్నారు.

## జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి: డిఎస్పీ నల్లపు లింగయ్య



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఎక్లాస్పూర్ తిమ్మప్ప జాతర సందర్భంగా డిఎస్పి ఎన్ లింగయ్య గురువారం రోజు ఎక్లాస్పూర్ తిమ్మప్ప స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం జాతర వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. జాతర వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, భక్తులు దర్శనం చేసుకునే సమయంలో క్యూ లైన్స్ వద్ద బందోబస్తు నిర్వహించాలని సూచించారు. జాతరలో ఎలాంటి దొంగతనాలు జరగకుండా మఫ్టీలో పోలీసులను నియమించాలని సీఐ శివశంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు లకి సూచించారు. మహిళలపై వేధింపులు జరగకుండా మఫ్టీ పోలీసులతో నిఘా ఏర్పాటు చేసి ఆకతాయిలు ఎవరైనా వేధింపులకు పాల్పడితే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన సౌకర్యాలు కల్పించాలని ఆలయ అధికారులకు సూచించారు.

## మహా కుంభమేళా పుణ్య యాత్రకు తరలిన వాసవి క్లబ్ బృందం



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ్ రాజ్ వేదికగా జరుగుతున్న మహా కుంభమేళా యాత్రకు పట్టణంలోని వాసవి సంఘము కు చెందిన 18 మంది జంటలు గురువారం తెల్లవారుజామున తరలి వెళ్లారు. వట్టం రతన్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో 36 మంది వాసవి సంఘము సభ్యులు స్పెషల్ బస్సులో మహా కుంభమేళాకు వెళ్లగా.. త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం తో పాటు వారణాసి, అయోధ్య, నైమిస్వారణ్యం తదితర పవిత్ర స్థలాలను సైతం దర్శించుకొనునట్లు తెలిపారు. కుంభమేళా తరలి వెళ్లిన వారిలో వట్టం వెంకటేశ్వర్ గుప్తా, లగిశెట్టి నరసింహస్వామి, శ్రీనివాసులు శెట్టి, సంతోష్ కుమార్, ఆంద్యాల శేషయ్య, ఆంద్యాల విజయ్, గార వెంకటేష్, గుడెబల్లూరు ప్రకాష్, కొండా వెంకటేష్, మాగనూరు రాము, గోపాల్ కిరాణం, గార రఘు, జ్ఞానేశ్వరరావు తదితరులు ఉన్నారు.

### ప్లాస్టిక్ నివారిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలో గల పీస్ సునంద మల్టీస్పెషాలిటీ హాస్పిటల్లో గురువారం నారాయణపేట మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు చేత నాన్ ఓవెన్ ఫ్యాబ్రిక్ బ్యాగ్స్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిషనర్ గారు మాట్లాడుతూ ప్లాస్టిక్ నివారణకై ప్రతి పౌరుడు తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని మన ప్రకృతిని మనమే కాపాడుకోవాలని అన్నారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రసాద్ శెట్టి ని అభినందిస్తూ పర్యావరణ పరిరక్షణ పట్ల వారు బాధ్యతతో మెలగడం చాలా గొప్ప విషయమని,ఇలాంటి ప్లాస్టిక్ రహిత కార్యక్రమాల ద్వారా సమాజానికి మీరు ఎంతో ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీపికా శెట్టి, డాక్టర్ అక్షయ మరియు హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించిన ఎంపీడీవో.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పోలింగ్ స్టేషన్ల జాబితా అభ్యంతరాలపై వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు, ఉపాధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. పోలింగ్ స్టేషన్ల అభ్యంతరాలు ఏమైనా ఉన్నాయా అని వివిధ పార్టీల నాయకులతో చర్చించినట్లు ఎంపీడీవో వెంకట్రాములు తెలిపారు, ఏమైనా అభ్యంతరాలు ఉంటే సవరించి తుది జాబితా విడుదల చేస్తామని ఎంపీడీవో పేర్కొన్నారు, ఈ సమావేశంలో ఎంపీ ఓ సునీత, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

## సిబిఎం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు కొనసాగుతున్న మధ్యాహ్న భోజనం.



**అచ్చంపేట. మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో ప్రభుత్వ బాలురు మరియు బాలికల జూనియర్ కళాశాలలో సి బి ఎం ట్రస్ట్ చైర్ పర్సన్ డాక్టర్ చిక్కుడు అనురాధ ఆధ్వర్యంలో వేసవి వార్షిక సంవత్సరంలో విద్యార్థులు, విద్యార్థినిలకు, పరీక్షలు దృష్టిలో పెట్టుకొని సి.బి.ఎం తరుపున పేద విద్యార్థిని,విద్యార్థులకు,ఉచిత మధ్యాహ్న భోజన పథకం కొనసాగుతుంది. విద్యార్థులు ఇంటర్ పరీక్షల్లో మంచి జ్ఞానం సాధించి అత్యధిక మార్కులతో ప్రభుత్వ కళాశాలకు, విద్యార్థులు మంచి పేరు నిలబెట్టి ఉన్నత స్థానంలో ఉండాలని డాక్టర్ అనురాధ సూచించారు. ఈ కార్యక్రమంలో సి.బి.ఎం ట్రస్ట్ సభ్యులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని జూపల్లి గ్రామంలో సోమవారం డీసీసీ ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.కె.ముస్తఫా(ముజ్జు భాయ్)లు సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షు జూపల్లి వెంకటయ్య యాదవ్, కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.కె. ముస్తఫా ముజ్జు బాయ్ లు మాట్లాడుతూ ప్రజల సమస్యలు వెలికి తీయడంలో సూర్య దినపత్రిక ముందంజలో ఉందని అన్నారు. నిజాలను నిర్భయంగా ప్రచురణ చేస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్న పత్రిక సూర్య దినపత్రిక అని ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు జూపల్లి వెంకటయ్య యాదవ్ అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం పత్రికలు పని చేయాలని కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముస్తఫా ముజ్జు బాయ్ సూచించారు. కార్యక్రమంలో సూర్య దినపత్రిక రిపోర్టర్ పగడాల ఆంజనేయులు, నాయకులు రామచంద్రి, సిరాజ్, కమల్, మహేష్, సైదులు, రామస్వామి, పాషా, కళిల్, తదితరులు పాల్గొన్నారు.

# నీటి సమస్య తలెత్తవద్దు

### - మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** రానున్న వేసవిలో సైతం ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి అన్నారు. వచ్చే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీలోని వార్డులలో నీటి కొరత రానివ్వకుండా చూడాలని లక్ష్యంతో గురువారం మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ కోనేటి పుష్పలత,కమిషనర్ లక్ష్మారెడ్డి అధ్యక్షతన మున్సిపాలిటీ వాటర్ డిపార్ట్మెంట్ వారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏయే వార్డులలో బోర్ల సమస్యలు ఉన్నాయో , మిషన్ భగీరథ నీళ్ల సరఫరా విధానం ఎలా ఉందో ఎప్పటికప్పుడు వివరాలు ఇవ్వాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు నీటి ఇబ్బందులు కలగకుండా చూడాలని చైర్ పర్సన్ కోరారు. ఈ సమస్య ఉన్న ముందుగానే తెలియజేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో కౌన్సిలర్లు కోట్ల ప్రశాంత్ రెడ్డి, చైతన్య చౌహాన్, బుక్క మహేష్, సుంకసారి రమేష్ , రఘురాం గౌడ్, రహీం, కుమ్మరి రాజు,విజయ్, నాయకులు కోనేటి నరసింహులు, రా%శీ%మ్మోహన్ పాల్గొన్నారు.

## వేరుశనగ ధర 7009





**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం వేరుశనగ గరిష్ట ధర 7009, మద్యాంతర ధర 5900, కనిష్ట ధర 4902 ధర పలికింది. 169 మంది రైతులు 1699 క్వింటాల 5664 బస్తాల వేరుశనగను మార్కెట్ యార్డులో విక్రయించారు, మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో రైతన్నలకు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు, త్రాగునీటి సదుపాయం కల్పించారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టినట్లు మార్కెట్ సెక్రటరీ శివరాజ్ పేర్కొన్నారు. రైతులు దళారుల చేత మోసపోవద్దని పండించిన ప్రతి గింజను మార్కెట్ యార్డులోనే విక్రయించాలని మార్కెట్ సెక్రటరీ శివరాజ్ సూచించారు.

## ఈ ఫైలింగ్ పై న్యాయవాదులకుశిక్షణ



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం నాగర్ కర్నూలు జిల్లా కోర్టు ప్రాంగణంలో గురువారం ఈ ఫైలింగ్ గురించి జిల్లాలో ఉన్న బార్ అసోసియేషన్ సభ్యులందరికీ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ డి రాజేష్ బాబు గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు హైకోర్టు ఆదేశానుసారం మాస్టర్ ట్రైనర్ రవీందర్ రెడ్డి ఈ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ డి రాజేష్ బాబు గారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు హైకోర్టులలో ఈ ఫైలింగ్ విధానం అమల్లో ఉంది ఈ ఫైలింగ్ వల్ల సమయాభావం ఖర్చు తగ్గుతుంది న్యాయవాది తన ఆఫీసు నుంచి ఈ ఫైలింగ్ చేసుకోవచ్చు ఈ ఫైలింగ్ విధానం వల్ల పేపర్ విధానానికి స్వస్తి చెప్పవచ్చు ఈ కార్యక్రమంలో శ్రీమతి జి సబిత సీనియర్ సివిల్ జడ్జ్, శ్రీమతి శ్రీదేవి సీనియర్ సివిల్ జడ్జ్ కల్వకుర్తి, శ్రీమతి పి మౌనిక జూనియర్ సివిల్ జడ్జ్ , శ్రీమతి కావ్య జూనియర్ సివిల్ జడ్జ్ కల్వకుర్తి, కుమారి ఎన్ శ్రీనిధి సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్, నాగర్ కర్నూల్ బార్ అసోసియేషన్ సభ్యులు, కొల్లాపూర్ బార్ అసోసియేషన్ సభ్యులు, అచ్చంపేట బార్ అసోసియేషన్ సభ్యులు, కల్వకుర్తి బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిట్యాల గ్రామపంచాయతీ నందు గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కె.గణేష్ కుమార్ అధ్యక్షతన, చెలిమి సంస్థ జిల్లా అధ్యక్షుడు ఆంగ్లోపాధ్యాయులు సిద్ధిరవి ఆధ్వర్యంలో జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు, ఈ సందర్భంగా ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ బి.వెంకటమ్మ గారిని, పాఠశాల భౌతికశాస్త్ర,ఏకైక మహిళా ఉపాధ్యాయిని పి.రుద్రమదేవి గారిని శాలువా, పుష్పగుచ్ఛం తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధురాలు, కవయిత్రి భారత కోకిల సరోజినీ నాయుడు జన్మదిన సందర్భంగా మహిళా దినోత్సవం జరుగుతుందని ప్రసంగించారు, ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాత తెలుగు పండిట్ బి.గిరిరాజాచారి నిర్వహించారు, కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు వెంకటేశ్వర గుప్త, సంజీవయ్య, వరదాచారి, మహమ్మద్ షఫీ, పిడి శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలనా దినోత్సవం





**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రుద్రసముద్రం ప్రాథమికోన్నత పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వయం పరిపాలనా దినోత్సవం లో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా అర్చన, జిల్లా కలెక్టర్ గా హారతి, జిల్లా విద్యాధికారిగా కురుమూర్తి, మండల విద్యాధికారిగా అనిల్ కుమార్ వివిధ పోస్టుల హోదాల్లో క్రమశిక్షణతో చాలా హుందాగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ... విద్యార్థులు భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉద్యోగాలు సంపాదించి ప్రజలకు సేవ చేయాలని ఎన్ని ఇబ్బందులు ఎదురైన ఇష్టంతో కష్టమైన సరే భవిష్యత్తులో వివిధ రంగాలలో విద్యార్థులు ఎదిగి ఉన్నంత పేరు తీసుకురావాలని ఆశిస్తున్నాం అని అన్నారు. బాల్య దశ నుండి విద్యార్థుల్లో సృజనాత్మకతను, నైపుణ్యాలను వెలికి తీయాలనే ఆలోచనతో పాఠశాల స్థాయిలోనే అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని నాయకత్వ లక్షణాలను అభివృద్ధి పరిచేందుకు క్రమశిక్షణను పెంపొందించేందుకు స్వయం పరిపాలన దినోత్సవం దోహద పడుతుందని విద్యార్థుల్లో ఒక ఆకాంక్షను ఏర్పరుస్తుందని ప్రధానోపాధ్యాయురాలు హేమలత అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం కుమార్ ప్రహ్లాద్, మంజులత,దివ్య జ్యోతి,ఆంజనేయులు,రామ్ కిరణ్, వరుణ్ కుమార్,ప్రమీల పాల్గొన్నారు.

## యూపీలో ఫిష్ ఫార్మ్ ను సందర్శించిన జిల్లా మత్స సహకార సంఘం అధ్యక్షులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** నేషనల్ కోపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులు సమర్థవంతమైన చేపల వ్యాపారం మరియు కార్యకలాపాలు అనే విషయం మీద హర్యానా రాష్ట్రంలోని గుర్గావ్ వెళ్లడం జరిగింది. అందులో భాగంగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఘజియాబాద్ జిల్లాలో ఉన్నటువంటి ఫిష్ ఫార్మ్ ను అధికారుల తో కలిసి జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు కాంత్ కుమార్ గారు సందర్శించారు అక్కడ చేపల ఫామింగ్ పద్ధతుల గురించి మరియు చేపల వ్యాపారపాల గురించి అక్కడ ఉన్న అధికారులను అడిగి తెలుసుకోవడం జరిగింది.

## గంధం చంద్రమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన 21వ వార్డు నాయకులు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి పట్టణం 21వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు గంధం చంద్రమ్మ ఈ రోజు గురువారం మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న 21వ వార్డు నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ వార్డు పెద్దలు గంధం కొండలయ్య, గంధం రత్నయ్య, గంధం జయరాజు అందరు కలిసి మరణించిన గంధం చంద్రమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## పాలమూరు జిల్లా యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం

### ప్రాణాపాయ స్థితిలో ఉన్న డయాలసిస్ వ్యక్తి రామలింగం కు అండగా యువశక్తి ఫౌండేషన్

### మానవత్వంతో స్పందించి రక్తదానం చేసిన అచ్యుత్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ప్రాణాపాయ స్థితిలో ఉన్న డయాలసిస్ వ్యక్తి రామలింగం కు రక్తదానం చేశామని యువశక్తి ఫౌండేషన్ సభ్యులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు . వివరాల్లోకి వెళితే వనపర్తి జిల్లా ఖిల్లా గణపురం మండలానికి చెందిన రామలింగం డయాలసిస్ తో బాధపడుతూ పాలమూరు జిల్లా సుశృత హాస్పిటల్ లో అడ్మిట్ అవ్వడం జరిగింది. డాక్టర్స్ వెంటనే ఓ పాజిటివ్ బ్లడ్ ఎక్కించాలి అనడంతో కందూర్ శేషయ్య సమాచారం యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధుకు తెలుపడంతో వెంటనే స్పందించి, యువశక్తి ఫౌండేషన్ మెంబెర్ అచ్యుత్ తో బ్లడ్ డొనేషన్ చేపించి ప్రాణాలకు అండగా నిలబడ్డారు .మానవత్వంతో రక్తదానం చేసిన యువశక్తి ఫౌండేషన్ కి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు డయాలసిస్తో బాధపడుతున్న రామలింగం కు ప్రతిసారి బ్లడ్ ఇపిస్తామని యువశక్తి ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, జిల్లా ప్రెసిడెంట్ శివ ల్యాబ్ టెక్నిసియన్ పాల్గొన్నారు.

## అనిరుధ్ రెడ్డికి సేవాలాల్ జయంతి ఉత్సవాల ఆహ్వానం.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** శాసనసభ్యులు అనిరుధ్ రెడ్డికి హైదరాబాద్ లో నివాసంలో కలిసి మండల కేంద్రంలో జరిగే సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను,హాజరు కావాలని ఆహ్వానించినా రాజాపూర్ గిరిజన నాయకులు దేవాలయ కమిటీ సభ్యులు,గిరిజన జాతి వివిధ సంఘాల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డిని విజయవంతం చేయాలని కోరారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన భూత్కూరి బక్కమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సాయం కింద ఐదు వేల రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ విషయాన్ని మాజీ సర్పంచి లోకా రెడ్డి ఎమ్మెల్యే మెగా రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే ఆదేశానుసారం ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి 5000 రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో గంధం వంశీకృష్ణ ముచ్చుమారి వెంకటయ్య దేశి రామచంద్రయ్య కందూరి తిరుపతి యాదవ్ జోగు బుడ్డయ్య గంగాపూర్ చెన్నయ్య సింగుమారి కుర్మయ్య బోయ శీను కురుమూర్తి తదితరులు ఉన్నారు.

## యువ నాయకుడు అభిమన్యు రెడ్డికి సేవాలాల్ జయంతి ఉత్సవాల ఆహ్వానం.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** యువ నాయకులు అభిమన్యు రెడ్డిని కలిసి మండల కేంద్రంలో జరిగే సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను హాజరు కావాలని ఆహ్వానించినా గిరిజన వివిధ సంఘాల నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు,మాజీ ప్రజా ప్రతినిధులు అభిమన్యు రెడ్డిని తెలిపారు.

## ఫిబ్రవరి 14న అమరవీరులను స్మరించుకుందాం భజరంగ్ దళ్

- కుటుంబ విలువలను కాపాడాలి
- పబ్, డ్రగ్ కల్చర్ అంతం కావాలని బజరంగ్దళ్ డిమాండ్

**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** "ఫిబ్రవరి 14 అంటే కేవలం వాలెంటెన్స్ డే మాత్రమే కాదు.. దేశ రక్షణలో వీరమరణం పొందిన పుల్వామా అమరవీరుల సంస్మరణ దినం" అని విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ నేతలు పేర్కొన్నారు. దేశ రక్షణలో రాజీలేని పోరాటం చేస్తూ.. వీరమరణం పొందిన అమరులను స్మరించే దినంగా ఫిబ్రవరి 14న నిర్వహించుకోవాలని భజరంగ్ దళ్ దామరగిద్ద మండల అధ్యక్షులు మోనేష్ చారి యువతకు విజ్ఞప్తి చేశారు. విదేశీ ముష్కరుల చేతిలో వీరమరణం పొందిన జవాన్ల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. యువకులు, విద్యార్థులు భరతమాత సేవలో తరించాలని సూచించారు. ప్రేమ ముసుగులో వికృత చేష్టలకు పాల్పడుతున్న యువత కళ్ళు తెరిచి, బుద్ధితో వ్యవహరించాలని అన్నారు. 2019 ఫిబ్రవరి 14వ తేదీన కాశ్మీర్ రాష్ట్రంలోని పుల్వామా దగ్గర వీరమరణం పొందిన జవాన్ల ఆత్మకు శాంతి చేకూరేలా క్యాండిల్ ర్యాలీలు నిర్వహిస్తూ ఫిబ్రవరి 14న అమరవీరులను స్మరించుకుందామని పేర్కొన్నారు.

## చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సిద్దోటం గ్రామానికి చెందిన పెద్ద లింగయ్య(50)చేపల వేటకు వెళ్లి చెరువులో మునిగి మృతి చెందినట్లు ఏఎస్ఐ జనార్ధన్ తెలిపారు.ఏఎస్ఐ జనార్ధన్ తెలిపిన వివరాల ప్రకారం సిద్దోటం గ్రామానికి చెందిన సొప్పరి పెద్దలింగయ్య గ్రామంలోని చొప్పరి చెరువులో చేపల వేటకై వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందినట్లు,గురువారం పెద్దలింగయ్య భార్య నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ జనార్ధన్ తెలిపారు.

## మహా కుంభమేళాకు తరలిన గ్రామస్తులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని కున్సి గ్రామస్తులు గురువారం మహా కుంభమేళా ప్రయాగ్ రాజ్ కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సోమశేఖర్ గౌడ్,నల్లె నర్సప్ప మాట్లాడుతూ 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా కుంభమేళ గంగా, యమునా , సరస్వతి సంగమ పుణ్యక్షేత్రం ప్రయాగ్రాజ్ లో పవిత్ర స్నానాలు ఆచరించడం పుణ్యఫలం అన్నారు. భక్తులు త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు చేసి వారి సమస్యల నుంచి విముక్తి లభిస్తుందని అన్నారు. బయలుదేరిన వారిలో బాలరాజ్, పూజారి బీరప్ప, సుగురప్ప సౌకరి, జనార్దన్ గౌడ్,దుప్పల్లి ఆంజప్ప, శంక్రప్ప,సబుగౌడ్, సాల్మనే మాళప్ప, దుప్పల్లి సాబు,క్రిష్ణ మూర్తి, కట్ల మహాదేవ్, సుధాకర్ ,సురేష్, తాయప్ప, సాల్మనే శివ,ఉప్పరి సాయిబన్న, ఈడిగి రాజు, భాస్కర్, తదితరులు ఉన్నారు.

## బీసీలకు భరోసా కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం...

### బీసీ పొలిటికల్ జెఎసి విజ్ఞప్తికి..

### స్పందించిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు...


### బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్...




**మదనాపురం మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో బీసీలకు విద్య, రాజకీయ, ఆర్థిక రంగాల్లో 42% రిజర్వేషన్లు చట్టబద్ధంగా కల్పించే విషయంలో ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ పేర్కొన్నారు.గురువారం మదనాపూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు మహేందర్ నాయుడుతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల బిల్లును వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో పెడతామని, శాసనసభ ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అఖిలపక్ష ప్రతినిధి బృందం దిల్లీకి వెళ్లి ప్రధానితోపాటు అన్ని పార్టీల నేతలను కలిసి పార్లమెంటులో బిల్లు పాస్ చేయించేందుకు దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలను కూడగట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు.బీసీలకు చట్టపరమైన రిజర్వేషన్లు వచ్చేదాకా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయవద్దని బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలని బీసీ పొలిటికల్ జెఏసి చేసిన విజ్ఞప్తికి స్పందించిన ప్రభుత్వం రిజర్వేషన్లు పెంచాకే ఎన్నికలు నిర్వహిస్తామని నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని, బీసీల పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు.సమగ్ర కుల సర్వేలో ఇప్పటివరకు పాల్గొనని ప్రజలకు మరోసారి అవకాశం కల్పించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీ రిజర్వేషన్లకు మద్దతివ్వాలని కోరారు. సమావేశంలో బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షులు వనం తిరుపతయ్య యాదవ్,రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న, గౌడ సంఘం మండల అధ్యక్షులు అక్కల మహదేవన్ గౌడ్, నాయకులు సంపత్ కుమార్, రాఘవేందర్, కృష్ణయ్య, సాయిబాబా, శ్రవణ్, బత్తుల జితేందర్, దేవర శివ, గౌతమ్ శంకర్, మ్యాదరి రాజు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అపార్ ఐడీ రూపొందించడంలో..అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి గుర్తింపు

- తెలంగాణలోనే మొదటి స్థానం అభినందనీయం
- కళాశాల విద్య సంచాలకురాలు దేవసేన,కేంద్ర విద్యా శాఖ డిప్యూటీ సెక్రటరీ రోహిత్ త్రిపాటి
- రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల వీసీలకు మార్గనిర్దేశం చేసిన, అంబేద్కర్ వర్శిటీ వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి






హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన జాతీయ నూతన విద్యా విధానం 2020 లో భాగంగా అపార్ ఐడీ లను రూపొందించడంలో జాతీయ స్థాయిలో డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ గుర్తింపు పొందడం గర్వకారణమని రాష్ట్ర కళాశాల విద్య శాఖ సంచాలకురాలు ఏ. దేవసేన, ఐఏఎస్ పేర్కొన్నారు. 2024 25 విద్యా సంవత్సరానికి గాను యూజీసీ ఇచ్చిన మార్గదర్శాకాల ప్రకారం దేశంలో అన్ని విశ్వవిద్యాలయాల్లో తెలంగాణ నుంచి జాతీయ స్థాయిలో డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ 75 శాతం విద్యార్థులకు అపార్ (ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ఐడీ క్రియేట్ చేశారని వివరించారు. రెండు రోజుల క్రితం జాతీయ స్థాయి లో నిర్వహించిన సమీక్ష కార్యక్రమంలో ఈ విషయాన్ని వెల్లడించారని, డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ మొదటి స్థానంలో ఉన్నట్లు పేర్కొనడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఈ సందర్భాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల విద్యార్థుల కు పూర్తి స్థాయిలో అపార్ ఐడీ క్రియేట్ చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లుతున్నట్లు ఆమె వివరించారు. దీంతో దేశంలోని ఏ రెగ్యులర్, ఓపెన్ యూనివర్సిటీ చేయలేని పనిని డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ ఎలాంటి ప్రణాళికతో సాధించిందో ఓ కేస్ స్టడీగా ఇతర విశ్వవిద్యాలయాలకు డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి తో బుధవారం సాయంత్రం పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ఇప్పించారు. ఈ సందర్భంగా వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి మాట్లాడుతూ విద్యార్థులకు అడ్మిషన్ సమయంలోనే అపార్ ఐడీ ఆవశ్యకతను వివరిస్తూ సూచనలు, సలహాలు ఇచ్చామని, కేంద్ర కార్యాలయంలో హెల్ప్ డెస్క్, కాల్ సెంటర్ ద్వారా, కంప్యూటర్ సెంటర్ సిబ్బంది ఎప్పటికప్పుడు విద్యార్థుల సందేహాలను నివృాఎత్తి చేశారని వివరించారు. సాంకేతిక పరమైన సమస్యలు వస్తే నిపుణులు వెంటనే ఆ విద్యార్థికి అవసరమైన సహాయాన్ని అందిస్తూ అపార్ ఐడీ పూర్తి చేసేలా ప్రయత్నం చేశామని దీంతో ఎక్కువ మంది విద్యార్థులు అపార్ ఐడీ పొందేలా చేశామని వెల్లడించారు. తమ విశ్వవిద్యాలయం 2013 నుంచే ఆన్లైన్ లో అడ్మిషన్ ప్రక్రియను ప్రారంభించడం కూడా ఉపయోగపడిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర విద్యా శాఖ డిప్యూటీ సెక్రటరీ రోహిత్ త్రిపాటి డా. బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ. వి. బాలకిస్టా రెడ్డి, కార్యదర్శి శ్రీరాం వెంకటేష్,రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల ఉప కులపతులు, రిజిస్ట్రార్ లు తదితరులు పాల్గొన్నారు.




ఏజెన్సీ అడ్డా పుస్తక ఆవిష్కరణ - అర్చన పురోహిత్, ఉపాసన పురోహిత్, హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో ; ఏజెన్సీ అడ్డా - పుస్తక ఆవిష్కరణ, భారతదేశంలో అభివృాఎద్ధి చెందుతున్న ఛ50,000 కోట్ల సేవా పరిశ్రమలో విప్లవాత్మక మార్పులకు సెట్ చేయబడింది. గురువారం హైదరాబాద్లోని టి-హబ్, నాలెడ్జ్ సిటీలో ఏజెన్సీ అడ్డా పుస్తకాన్ని రచయిత అర్చన పురోహిత్, ఏజెన్సీ అడ్డా సహ వ్యవస్థాపకురాలు ఉపాసన పురోహిత్ ఆవిష్కరించారు.




# కాలనీ అభివృద్ధి కాంక్షిస్తూ సత్యనారాయణ స్వామి వ్రతం



కూకట్ పల్లి మేజర్ న్యూస్: సమాజాన్ని భగవంతుడు చల్లగా చూడాలని అందరి అభివృాఎద్ధియే సమాజ అభివృాఎద్ధి అంటూ కాలనీలో అందరూ సుభిక్షంగా ఉండాలని కాంక్షిస్తూ సత్యనారాయణ స్వామి వ్రతానికి శ్రీకారం చుట్టారు. కైతలాపూర్ ప్రాంతంలోని రైన్ బౌ విస్ట తెలుగు బ్రాహ్మణ సంక్షేమ సమితి ఆధ్వర్యంలో గురువారం మాఘ మాస పౌర్ణమి సందర్భంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతమును చాలా వైభవంగా పవిత్ర వాతావరణంలో ఘనాపాఠి గరిమెళ్ళ శ్రీనివాస శర్మఆధ్వర్యంలో జరుపుకున్నారు. సంక్షేమ సమితి అధ్యక్షులు రఘురాం పాటిబండ , ఉపాధ్యక్షులు రమేశ్ కుమార్ కాకనవరం, సంయుక్త కార్యదర్శి జయరాం కోడూరు, కార్యదర్శి వెంకట హవిర్యాజి సూరి, కార్యవర్గ సభ్యులైన డాక్టర్ రామారావు చదలవాడ, జయంత్ కుమార్ వేలూరి, శ్రీరామ చంద్ర పెద్దిభట్ల, మరియు రామదాసు ఆత్మకూరు తదితర సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రేమ పంచిన ప్రేమ దక్కును!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రేమ మనసును అర్థం చేసుకునే మెడిసిన్.నిన్నుగా ఆహ్వానించే ఆర్ద్రత.స్నేహానికి మించినది ప్రేమ.ఇది మత్తు కాదు..రీఛార్జ్! ఆనందాల్ని పంచుకోవడానికి ముసురుకున్న భాదను తొలగించేది ప్రేమే!అమలిన ప్రేమ తత్వం ; జీవన బంధాల్ని అర్థం చేసుకోవడం...ఒక్కప్పుడు..నేడు కామంతో కలిపిన స్నేహమే ప్రేమగా లివింగ్ రిలేషన్ షిప్ గా పరిణామం చెందిందని భావిస్తున్నారు.కానీ బంధంలో ప్రేమ భాద్యత లు కలసి ఉండాలానేదే నిజం.ఇప్పుడు పాస్ లవ్ ల కాలం.శాశ్విత బంధాలు లేవు.సంకేతికత పెరిగిన తరువాత లవ్ కు అర్థం మారిపోలే!వార్తల్లో చూస్తున్నాం ప్రేమ వికృాఎత రూపాలు..దారుణాలు..పేరెంట్ తమ పిల్లల విషయం లో ఆందోళనకు గురవుతున్నారు.ప్రేమ వలలో చిక్కి పేరెంట్స్ కూడా జీవితాల్ని హిసాయపూరితం చేసుకుంటున్నారు.మానవ నైజాన్ని అంచనావేసి బంధాల్ని బలోపేతం చేసుకోవాలి.రెండు వైపులా పదునైనా కత్తి లాంటిది ప్రేమ.మంచికీ ఎంత ఉపయోగమో విధ్వంశానికి అదే దోహదకారి!ప్రేమ పేరుతో సవాలక్ష మోసాలు..అవసరాలు. దారుణాలు తొంగిచూస్తున్నాయి.వాట్సాప్ ఇంటర్నెట్ ఫేస్ బుక్. .ఇంకా బోలెడు టెక్నాలజి ప్రేమ కొత్త పుంతలు తొక్కుతుంది.సమాజ పోకడలని అర్థం చేసుకుని జాగ్రత్త పడక పోతే ప్రేమ పేరుతొ బతుకుల్ని బుగ్గిపాలు చేసుకోవడం ఖాయం.యూత్ నేడు కెరీర్ పై శ్రద్ధ చూపుతూ తెలివిగా ఉంటు ఫ్యామిలీ పేరెంట్స్ ఫ్రెండ్షిప్ లపై స్పష్టమైన అవగాహనతో ఉంటున్నారు.ఇ ది శుభ పరిణామం .ప్రేమ పంచిన ప్రేమ దక్కును అనేది ముమ్మాటికి నిజం!

## సెయింట్ ఆన్స్ హైస్కూల్‌లో ఆవేర్‌నెస్ అండ్ ఇంటరాక్షన్ కార్యక్రమం.....



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నార్త్ జోన్ పరిధిలోని గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలోగల సెయింట్ ఆన్స్ హైస్కూల్‌లో గోపాలపురం డివిజన్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా 350 మంది విద్యార్థినులకు ఆవేర్‌నెస్ ప్రొగ్రామ్ అండ్ ఇంటరాక్షన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నార్త్ జోన్ డి.సి.పి. ఎస్.రాశ్మి పెరుమల్ పాల్గొని విద్యార్థిలకు తగిన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం డివిజన్ ఏ.సి.పి. సుబ్బయ్య,ఇన్‌స్పెక్టర్ నరేష్‌తోపాటు పాఠశాల యాజమాన్యం టీచర్లు,విద్యార్థినులు పాల్గొన్నారు.

## 16న బాలానందం వేడుకలు..

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃవేయిపున్నముల బాలానందం శీర్షికన ఈనెల 16న 85వసంతాలస బాలానందం వేడుక రవీంద్రభారతిలో ఆదివారం సా.6గం.లకు నిర్వహించనున్నారు. ఆంధ్ర బాలానంద సంఘంచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. జేవీకామేశ్వరి(అధ్యక్షులు), కలగ కృష్ణమోహన్,డా.స్వర్ణబాల ఈ వేడుకను సమన్వయం చేస్తున్నారు.

## మహిళ బాక్సర్‌కు అభినందనలు

### ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; నగరానికి చెందిన మహిళా బాక్సర్ సిల్వరి వర్షిత బాక్సింగ్ ఛాంపియన్షిప్ ను సాధించి తెలంగాణా రాష్ట్ర ఉత్తమ మహిళా బాక్సర్ గా షీల్డును కైవసం చేసుకున్న నేపథ్యంలో సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ ఆమెను అభినందించారు. గురువారం మోండా మార్కెట్ లోని తన నివాసంలో కలుసుకున్న వర్షిత ను అభినందించి, రాష్ట్రానికి మంచి పేరు తేవాలని, మున్ముందు రోజుల్లో మరింతగా రాణించాలని పద్మారావు గౌడ్ ఆకాంక్షించారు. ఆమెను తన వంతు ప్రోత్సహిస్తానని పేర్కొన్నారు. బాక్సింగ్ కోచ్ మనోజ్ రెడ్డి కూడా పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్286వ జయంతిని ఘనంగా నిర్వహించండి.

**- ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్**



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** ఈనెల15న శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ,జయంతి వేడుకలు,జిల్లా మండల కేంద్రాలలో ఘనంగా నిర్వహించాలని,మండల పరిధిలోని కిషన్ గూడా గ్రామానికి చెందిన,మహబూబ్ నగర్ జిల్లా జనరల్ ఆస్పత్రి కాంట్రాక్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు పత్లావత్ గోపాల్ నాయక్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్యామయాడి లంబాడీల ఆరద్య దేవుళ్ళు కాబట్టి అందరూ ప్రతి తాండలో భోగ్ బండార్ కార్యక్రమంతో భారీ ర్యాలీలతో లంబాడీలు కదలి రావాలని. మద్యపానానికి,మాంసాహారానికి దూరంగా ఉంటు నీతి నిజాయితీగా ఉంటు ఒక దట్టమైన అడవిలో గోమాతను మేపుకుంటూ గీత గీసిన అంతవరకే అక్కడే గోమాతలు తిని అక్కడే నీళ్ళు తాగి సేవాలాల్ మారాజు వచ్చినంత వరకు అక్కడే ఉండేవని,ధర్మని భీమా నాయక్ మొదటి పుత్రుడు శివలాల్ మహారాజ్ జగదాంబ యాడికి నాకు పూజారిగా కావాలని చెప్పి ఆదేశించంగా మాతల్లిదండ్రులనువిడిచి మాతమ్ములనువిడిచి నేను పూజ చేయలేనుఅని,జగదాంబయాడి ఆరోజు సేవాలాల్ మహారాజ్ ను ఎన్నో తప్పులను మన్నించి నీదగ్గర నేను భక్తితో ఉంటానని చెప్పినందుకు,వాళ్ళ ఇంట్లో ఆశీర్వాదంతో జగదాంబయాడి పోగొట్టుకున్నవన్నీ ప్రసాదించడం జరిగిందని,అప్పటినుండి జగదంబయాడి,సేవాలాల్ మహారాజ్ లంబాడాల ఆరాధ్య దేవుడు అని నమ్మి పూజలు చేస్తుంటాం కాబట్టి సమాజంలో గోరు బంజారా లంబాడిలు,ఫిబ్రవరి15న మన సేవాలాల్ మహారాజ్ జయంతిని పెద్ద ఎత్తున మండలలోని అన్ని తాండలలో ఘనంగా నిర్వహించాలని, ఆయన అన్నారు.

## పాఠశాల అభివృద్ధికై పూర్వ విద్యార్థి దాతృత్వం



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యన్మాన్ గండ్ల ఎంపీపీఎస్ పాఠశాల అభివృద్ధి కొరకై అదే గ్రామానికి చెందిన,పాఠశాల పూర్వ విద్యార్థి బిక్కుమళ్ల రాంచంద్రయ్య రూ.10,116ల నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్.శ్రీనివాసులుకు అందజేసి తన ధాతృత్వమును, పాఠశాలపై తనకుగల మమకారాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన,నవాబుపేట్ మండల విద్యాధికారి నాగ్యా నాయక్, మాట్లాడుతూ ధాత రామచంద్రయ్యని స్ఫూర్తిగా తీసుకుని గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు, యువకులు పాఠశాల అభివృద్ధికై తమ వంతు చేయూతనందించాలని అన్నారు. ఈ కార్యక్రమములో శివదర్శనం గౌడ్,పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని కందూరుకు చెందిన మాజీ ఎంపీటీసీ మద్దె తిరుపతయ్య మహబూబ్ నగర్ లో గురువారము నిర్వహించిన నూతన గృహ ప్రవేశ ము, వాస్తు పూజ కార్యక్రమంలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, అడ్డాకుల మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్ రెడ్డిలు పాల్గొని తిరుపతయ్యకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల మండల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టి. శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాములు, బస్వరాజ్ గౌడ్, కదిరె శ్రీనివాస్ యాదవ్ , చంద్రమౌళి, చల్మారెడ్డి, గంగపూరి, తిరుపతయ్య యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, రవి యాదవ్, నక్క రమేష్, నాగేందర్, చెన్నయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# 15న లంబాడీల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి

**- లంబాడిలకు దశ-దిశను చూపిన మహాయోగి**

**- లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్**



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఈనెల15న లంబాడీల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి పురస్కరించుకొని,మండల పరిధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విస్లావత్ చందర్ నాయక్,శ్రీసేవాలాల్ మహారాజ్ గురించి మాట్లాడుతూ,లంబాడీల జీవన విధానంలో మార్పును తెచ్చిన మహా యోగి,తపస్వి,మార్గదర్శి,లంబాడీలు దేవుడిగా భావించి కొలుస్తారని,ఆయన జయంతిని పండుగల జరుపుకొంటారని,గిరిజనులకు దశ-దిశను చూపి,హైందవ ధర్మం గొప్పదనం,విశిష్టతలను తెలియజేయడానికే,శ్రీ సేవాలాల్ మహారాజ్ జన్మించారని,బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేల అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారని,1739 ఫిబ్రవరి15న అనంతపురం జిల్లా రాంజీనాయక్ తండాలో పుణ్య దంపతులైన ధర్మనీబాయి,భీమానాయక్ లకు శ్రీ సేవాలాల్ మహారాజ్ జన్మించారని.ఏడుగురు అక్కచెల్లెలలో ఒకరైన జగదాంబమాతనే తన మార్గదర్శకురాలిగా,గురువుగా స్వీకరించి ఆమె ఆదేశానుసారం బంజారాల సేవలో నిమగ్న మయ్యారు.ఒకే దగ్గర స్థిర నివాసం లేని లంబాడీలను స్థిరనివాసము జీవన విధానాన్ని ఏర్పాటు చేయాలని అడవులలో దుర్భర దరిద్రాన్ని అనుభవిస్తున్న లంబాడీలకు జీవించే విధానాన్ని అడవులలో,గుట్టలలో తాండాలుగా ఏర్పాటు చేసుకుని వ్యవసాయము,పశుపోషణ జీవనాధారంగా బ్రతికేటట్లు మార్గాన్ని చూపిన మహానుభావుడు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని,అనంతపూర్ జిల్లా నుండి మహారాష్ట్ర పోరాగడ్ వరకు నది పరివాహక ప్రాంతాలలో,నీటి వసతి గల ప్రదేశాలలో జీవనం సాగిస్తున్న లంబాడీలకు చైతన్య పరుస్తూ,గురుబోధ ఇస్తూ పోరాగడ్ లో జీవ సమాధి అయినారని.ప్రతి సంవత్సరం లంబాడి యువకులు సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ మేరామాయాడి (అమ్మ)ల మాలలు ధరించి 45రోజులపాటు దీక్ష భూనీ పోరాగడ్ సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తారని. సేవాలాల్ ప్రజల మూఢవిశ్వాసమైన జంతుబలికి తీవ్ర వ్యతిరేకి. బంజారాలు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు వివిధ రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తుండేవారని. ఆక్రమంలో బ్రిటిష్,ముస్లిం పాలకుల మత ప్రచారం వల్ల బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురైంది. ఈ క్రమంలోనే లంబాడి జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారని,దండి మేరామయాడీలను భక్తిశ్రద్ధలతో పూజిస్తూ లంబాడీలు ప్రతి ఏటా తీజ్ ఉత్సవాలను జరుపుకొంటారని. అనంతపురం జిల్లా గుత్తిలోని గొల్లలదొడ్డి ప్రాంతంలో కుల దైవమైన సేవాలాల్ మహారాజ్ సేవా గఢ్ ఉందని. సేవాలాల్ శివ పూజారుడు. ఆయన తండ్రి, తాతలు తెగ పెద్దలు. తొమ్మిది రోజుల పాటు పెళ్లికాని యువతులు తీజ్ ఉత్సవాల్లో పాల్గొని తమకు వివాహం కావాలని పూజలు చేస్తారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రజల కోసం చేసిన ఉద్యమాలలో ధర్మ ప్రచారం,ఆర్థిక సంస్కరణలు,మత మార్పిడులను అరికట్టడం వంటివి ఉన్నాయి. సన్మార్గంలో తన జాతిని నడిపించి భారత్‌లోని దాదాపు11కోట్ల బంజారాలకు ఆరాధ్య దైవంగా ఆయన నిలిచారని. లంబాడీల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జన్మదినం అయిన ఫిబ్రవరి15న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ సెలవు దినముగా ప్రకటించాలి,ప్రతి జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయించి అధికారికంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని నిర్వహించాలి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శ్రీ సేవాలాల్ మహారాజ్ పేరున ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. హైదరాబాదులోని ట్యాంక్ బండ్ తోపాటు అన్ని జిల్లా మండల కేంద్రాలలో శ్రీ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలిలని,విస్లావత్ చందర్ నాయక్ అన్నారు.

## గుడిబండ దళితులపై దాడికి పాల్పడ్డ వారిని అరెస్టు చేయాలి

**- కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య**



**పాలమూరు మేజర్ న్యూస్:** అడ్డాకుల మండలం, గుడిబండ గ్రామ దళితులు బైండ్ల నరసింహ, పల్లవి,మణెమ్మ, విజయరామరాజులపై దాడి చేసి, చంపడానికి ప్రయత్నం చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కెవిపిఎ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య డిమాండ్ చేశారు. గుడిబండ దళితులపై జరిగిన దాడికి నిరసనగా గురువారం మహబూబ్నగర్ జిల్లా కేంద్రం లోని బస్టాండ్ వద్ద కేయూపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో రోజురోజుకు దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 10వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో గుడిబండ గ్రామం లో రోడ్డుపక్కల నిలబడ్డ దళితులపై అదే గ్రామ ఆధిపత్య కులానికి చెందిన శివ, శివ శంకర్ లు తప్ప తాగి మోటార్ సైకిల్ తో గుద్ది దాడికి పాల్పడ్డారని తెలిపారు. మా కొడుకుని మోటార్ సైకిల్‌తో ఎందుకు గుద్దినావని అడిగిన బైండ్ల నరసింహులు, తల పగలగొట్టడమే గాక అడ్డు పోయిన అతని చెల్లెలు,తల్లిని కూడా కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. దాడికి పాల్పడ్డ నిందితుల పై హత్యాయత్నం కింద కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. నిందితులకు స్టేషన్ బెయిల్ ఇవ్వొద్దని, లేనిపక్షంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ కలుస్తామన్నారు. జిల్లాలో ఏదో ఒక ప్రాంతంలో దళితులపై దాడులు దౌర్జన్యాలు జరుగుతున్నయన్నారు. పోలీసులు స్టేషన్ బెయిల్ ఇవ్వడం వల్ల, బాధితులను భయపడుతూ, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారన్నారు. చట్టంలో ఎక్కడా స్టేషన్ బెయిల్ ఇవ్వాలని లేదని, పోలీసులు బాధితులకు న్యాయం చేయకుండా, నిందితులకు సహాకరిస్తే సహించబోమన్నారు.కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు టంకర రాములు, జిల్లా నాయకులు మహేందర్, నరసింహ, టంకర మేస్త్రి చెన్నయ్య, దాడికి గురయిన బాధితులు నరసింహ, పల్లవి, మణెమ్మ, విజయకుమార్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు వినియోగదారుల సమావేశం

**- ఎస్ ఈ పీ .వీ .రమేష్**



**పాలమూరు మేజర్ న్యూస్:** నేడు విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక సమావేశం ఏర్పాటు చేయనున్నామని విద్యుత్ శాఖ ఎస్ ఈ పి.వి.రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్నగర్ సర్కిల్ టీజీఎస్పీడీసీఎల్ కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒకటిన్నర గంటల వరకు సమావేశం ఉంటుందని తెలిపారు. సమావేశంలో సమస్యల పరిష్కార వేదిక చైర్ పర్సన్ టెక్నికల్ మెంబర్ పి నాగేశ్వరరావు, సిజిఎం ఫైనాన్స్ మెంబర్ రామాంజనేయక్, ఇండిపెండెంట్ మెంబర్ వెంకట్ హాజరు కానున్నారని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమకు సంబంధించిన దీర్ఘకాలిక విద్యుత్తు సమస్యలను వ్రాతపూర్వకంగా సమావేశంలో ఇచ్చి పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. వ్యవసాయానికి సంబంధించిన సమస్యలు ఉన్నవారు ఫిర్యాదు తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ పట్టా పాస్బుక్ జిరాక్స్ తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుందని, విద్యుత్ చౌర్యం, విద్యుత్ ప్రమాదాలకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించ బడవని ప్రకటనలో పేర్కొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో

పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :

హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్

గద్వాల జిల్లా :

గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ

నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మరికల్, ధన్వాడ, మద్దూర్

వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం

నాగర్‌కర్నూల్ జిల్లా :

బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757